శ్రీ రస్తు.

ప్రహ్లాద చరిత్రము.

హరికథ

విజయనగర వాస్తవ్యులును [illegible]
గానవిద్యా విశారదులును నగు
బ్రహ్మశ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారిచే
రచియింపబడినది.

ప్రకటనకర్త:
కురుకూరి సుబ్బారావు
సరస్వతీబుక్‌డిపో,
బెజవాడ, కృష్ణాజిల్లా.

రెండవకూర్పు 1000.

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు
ముద్రింపబడెను.

—శ్రీశ్రీ—

1939.

వెల రు. 0-8-0.

ప్రకటన



1929 సం॥ రం ఆగస్టు 23 తేదీన బ్రహ్మశ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారిచే రచియింపఁబడిన

హరికథలు.

1 జానకీశపథము. 2 రుక్మిణీకల్యాణము. 3 మార్కండేయచరిత్ర 4 హరిశ్చంద్రోపాఖ్యానము. 5 అంబరీష చరిత్ర. 6 భీష్మచరిత్రము. 7 ప్రహ్లాదచరిత్ర. 8 గజేంద్రమోక్షణము. యీ ఎనిమిది పుస్తకములు సదరు గ్రంథకర్తగారివద్ద పై తారీఖున మేము కాపీరైటుపొంది కాపీరైటు యాక్టుప్రకారం దస్తావేజు వ్రాయించుకుని రిజష్టరీచేయించుకున్నాము. యీ పుస్తకములు ఇండియా కాపీరైటుచేతను పరకీయమైన కాపీరైటుచేతను సురక్షితమైయున్నవి. మా ఉత్తర్వు లేనిదే యెవరైనను ఇందులో ఒకభాగముగాని సంపూర్ణభాగముగాని ఇందులోని భావములుగాని కీర్తనలుగాని యీపుస్తకములు భాషాంతరీకరించి క్రయమునకు యిచ్చుటకుగాని యెవరికిన్ని హక్కులేదు. యీపుస్తకములను యేమాత్రము కాపీ చేసినయెడలను కాపీరైట్లను నుల్లంఘించినట్లగును. అట్టివారు మేము జరపబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

—8—29.

ఇట్లు,
కాపీరైట్లు హక్కుదారుడు,
కారుకూరి సుబ్బారావు,
సరస్వతీబుక్కు డిపో,
బెజవాడ.



శ్రీ రామ

ప్రహ్లాదచరిత్రము.

శా. త్రైలోక్యంబులు పుట్టునిల్చు మరియంతంబందు నీచేతనో।
నాళీకప్రియ తేజభాస్కర జగన్నాథా సదారోగ్యతన్।
వాలాయంబు శ్రితాళికిన్ సలుపు దైవంబౌమదిన్ గొల్చెదన్।
లీల న్నీయవతార మాయరసవల్లిన్ సూర్యనారాయణా॥

గీ. కడుమదాచారవంతుఁడఁ గాన నేను
నిష్ఠతో నీవ్రతము నేయ నేరనిన్ను
వక్ష్యమాణంబునకు గృతిపతి గొనర్తుఁ
గరుణ నంగీకరించు మో కమలమిత్ర॥

శుద్ధసావేరి- మిశ్రగతి.

ప॥ అరసవల్లి సూర్యనారాయణా-ఆర్తపోషణా-వేదపారాయణా॥

అనుపల్లవి॥ స్ఫురజ్జగద్దీప త్రి-మూర్తిస్వరూప। సరసిజమిత్ర- భాసురలోకనేత్ర॥

చ॥ పరమపురుషా పరంధామ - ప్రతిదిన ప్రత్యక్షదేవత। సిరత సంశ్రిత సౌఖ్యదాయక - నిఖిల చరాచరాధినాయక॥ అర॥

చరణం; ౧ సతతోషాపద్మినీ- ఛాయావిహార - సత్యాశ్రితాభీష్ట-జన మందారా। అతులకల్యాణగుణాకరదినకర - అప్రమేయ యమున్యాయానందమూలా। వితతసంసారాబ్ధినౌకా - శ్రీకవిరక్ష నిమగ్న-శోకా। నతవిలోలా పతితపావన - నారాయణదాసావన॥ అ॥

కాంభోజి - చతురశ్రగతి.

ప॥ గణనాయకా విఘ్నము సేయకురా —
అ॥ ఫణిపతిభూషా - భక్తసంతోషా। ప్రతిపూలుగొందురా వినాయక॥ గ॥
౧ కవికరముననా - కావ్యము వ్రాయగ - గొనసాగించుమురా - వినాయక। మునుమునుగనీకు - మ్రొక్కుకున్ననే - పనినెవేరదురా॥ గ॥

గీ॥ కుసుమములం బ్రాల్గొ మొక్కెదను సజ్జవేల్ప
విఘ్నవిదూరముగ నాపనిని దయజాల్ప
మూడుకన్నులఁ జూచుచు మొదటికార
లోపమొందక మాటి దొలఁగఁ జేసవార॥

వసంత - చతురశ్రగతి.

ప॥ శ్రీవృషా న్యారాణి నిను - భావింతునే నీలవేణి - సుశ్రోణి॥
అ॥ గీర్వాణి విజితదర్పణి - కీర్తనీయ మృదుపాణి ఓవాణి॥ శ్రీ॥
౧ నీచెల్మితో నరిమెచ్చ - నిఖిలలోకములందు వెదకినసున్న నీచెట్ట బట్టుము నన్ను - నాచెంతద్రిష్ఠి యొకసారి నీకడకన్ను॥ శ్రీ॥
౨ వినగనీవేరెంత శ్రావ్యము - కొనసాగించుము నాకావ్యము। వనజాక్షి శోకవిదూర్తలిని - నారాయణదాసపాలిని॥ శ్రీ॥

క॥ నీవేమూలము నిఖిల్ల
భావింపగ జగములకును బ్రస్తుతిబొందన్
గావున మదిమదినెనిదని
నోవాణీ కరుణజూడుమో పూబోణీ॥

గీ॥ పూర్వకవులందరున్ గను పూజ్యులందు
భాగవతులయి నోస్తమి కముగను
కృతులొనర్చి సద్గతుల సంస్కృతమున జయ
దెనుగున బోతకం చెలిసి యుంతు॥

౧ గీతగోవిందకారుడు.
౨ శ్రీమదాంధ్రభాగవతకారుడు.

హా రి క థ.

సీ॥ పూర్వ ప్రబంధము పోల్కికై వచ్చిన
యాగనంటించెడు హీనుడొకడు
ప్రౌఢకల్పనలని పన్ని తసకు దాని
యర్థంబెరుగలేని వ్యర్థుడొకడు
కృతిని నిఘంటువు వెతికి ముదురు
తాటికుంజనలెజ్జేయు మూర్ఖుడొకడు
చేటతెల్లంబని తెన్గుబాసకు బట్ట
తెరచిచూపించెడి దేబెయొకడు

గీ॥ కలివశంబున శారదకలుషమయ్యొ
బిదపకాలంబున దలంపు పిచ్చియయ్యొ
అచ్చు చవకయ్యొ మూఢులు మెచ్చుటయ్యొ
నహహా యెందుకు కవులైరి యాధునికులు.

సీ॥ ఘనశంఖమో యన కంఠంబు పూరించి
మేలుగా శ్రుతిలోన మేళవించి
నియమమ్ము తప్పక నయ ఘనంబుల
బెక్కు రాగభేదంబుల రక్తిసలిపి
బంతు లెగిర్చిన పగిది గాలజ్ఞతగా జాతి
మూర్ఛనలొప్ప స్వరము బాడి
చక్కని నృత్యముల్ సత్స్వరసానుకూ
లంబుగ నభినయనంబు జేసి

స్వకృత మృదుయక్షగాన ప్రబంధ సరణి
వివిధ దేశంబులగా బిన్నపెద్దలు గల
బలు సభల హరిభక్తి నుపన్యసింప
లేని సంగీతకవితాభిమాన మేల.

క॥ అని యిష్టదేవతా ప్రా
ర్థనముగా సత్కవి బహుకరణముగా గుకవి
ధ్వనిమాత్ర నిరసనము సే
సి నవీనాను ప్రబంధశేముషి నుండగా.

గీ॥ వేడ్క నానేస్తుడగు బొడ్డు వెంకటేశ
మనెడు విదురుని బోలిన యంఘ్రిజుండు
విజయనగరనివాసుండు వినయమొప్ప
ప్రోత్సహించెను నాతోడ బలికె దానోక్కనాడు.

సీ॥ సంస్కృతంబున కృష్ణజననము తెలుగున
సంబరీషచరిత్ర మాగజేంద్ర
మోక్షణముల్ ధృవభూపతిచరిత
మార్కండేయు చరితము మనసుదీర
సత్యహరిశ్చంద్ర చారిత్రముల్ రుక్మి
ణీపరిణయముల నేర్పు మెరయ
గాన ప్రబంధముల్ గావించి హరికథా
రూపకోపన్యాస రూఢిమీరి
భళిర నీవలె బండిత పామరులను
పెక్కుదేశంబులన్ రక్తి జొక్కజేసి
గాన కవితా ప్రతిభ జూపు ఘనుడుగలడె
తథ్యధుర్య నారాయణ దాసవర్య.

గీ॥ పద్యకావ్యమనందగు బాటసారి
గరిమ సారంగధర నాటకంబు మొదలు
గాగ నెన్నియో చెప్పితో గ్రంథములను
మరియు ప్రహ్లాదచరితము మరువనేల.

క॥ అని జ్ఞాపకంబు తెచ్చిన
యనుంగు చెలికాని బుద్ధి కౌరా యని గొ
బ్బున ప్రహ్లాదుచరిత్రము
వినుపించెద నిటుల బిన్నపెద్దల కెల్లన్.

హంసధ్వని - చతురశ్రగతి.

ప॥ వినుడీ ప్రహ్లాదుని - చరితము మీరా - వీనులవిందుగను - ముందు
గను॥ వి॥

అ॥ మును పాకశాసనుని జంపిన క్రోధమున । వనజాక్షునిపై -
వైరము బూనె - హిరణ్యకశిపుండు॥ వి॥
౧ ఒకనాడా జగజెట్టి చె - లగి పే - రోలగమందున - దుఃఖమున ।
ప్రకటాసురమంత్రులతో ననియెఁ । బరితాపము కోపముమీరఁగ
నిట్లు॥ వి॥

౧ సింహేంద్రమధ్యమ - త్రిపుట.

ప॥ ఎంతఘోరపు వార్త విన్నఁడె - నేమిసేతు మంత్రులార॥ యెం॥
అ॥ వింతపందిగవచ్చి విష్ణుం - డంతమొందించెనట నాతమ్ముని॥ నెం॥
మి॥ చింతాంబుధి లోపలమునిగి - జీవించుటెటు నాతల్లిదితి । పంతగించి
యాహరిపై నే - బగసాధించుకొనక మానుదునా॥ యెం॥
౧ పదునెనిమిది యేండ్లవాడు - బాలుడు నాసోదరుండు భద్రాత్ముడు
శౌర్యధనుడు శత్రుభీకరుడు । కదసిపెఁ గదతోన - కదనమ్మునకు
బూన - నెదిరింపగా దరమౌన - యాశ్వరునికైన । పదపడి సిగ్గుఁ
బోడుల్చి - పాడుపందివేషముదాల్చి । తుదకిట్లు జేసెనంట - తోయ
జాక్షుడింత దొంగబంటు॥ యెం॥

సీ॥ నీలికొండఁ బోలు నెమ్మేన దొగరుదు
ప్పటి సంజకెంజాయ పగిదిమెరయ
స్వప్రతాపానలజ్వాల లనంగ నొ
దలమీరి పల్లజడలు వెలుంగ
నఖిల జగజ్జయ ప్రాప్తకీర్త్యంకు
రాకారత నెలవంక కోరలలర
నోలి ముప్పిరిగొన్న యుక్కుగదాంబువ్ము
లనదగు చేతుల బెద్దగదచెలంగ
ధరణియదుగుల కదర నమరులు బెదర
దిక్కులఁ గెల్చి వచ్చెద దీవనలిడు
మన్న। యువి నాకు మ్రొక్కి స్వర్ణాక్షు డేగె
ననుజుని న్మళ్ళ్ కగన నోచనైతి నకట.

మ॥ జలజాక్షుం గడతేర్చుకున్న నిది మీాసంబా తపంబూని ని
శ్చలభక్తిం వనజాసనుం దనిపి యిష్టంబంది నేవత్తు మీా
రలు దేవేంద్రుడు చేరకుండ నగరిం రక్షించుడీ యంచు శౌ
ర్య రసావేశముతో హిరణ్యకశిపుం డంతస్వనిన్ బొందగ॥

మంజగతి - భైరవి.

1 జగజ్జెట్టియు సకలమాయా విదుం - డగు హిరణ్యకశిపుండు
నగరము విడచిన సందుజూచుకొని - పగబట్టి సురేశుండు।
2 త్వరితంబుగ జనిమాయారూపున - హిరణ్యకశిపుని యాలిన్। బ
రమ పతివ్రతామణి న్నిద్దుర - బరగ నిండు చూలాలిన్।
3 పాపమువల చెరబట్టి స్వర్గమున - కై పోవగ నడుపొంతన్। ఆపె
మేల్కాని తనయవస్థన్ గని - యప్పుడిటు లేడిచెవింతన్॥

శుభపంథవరాళి—మిశ్రగతి.

ప॥ ప్రాణనాథయో - రాక్షసేశ్వరా నన్ను - రక్షించుటకు వేగరారా।
అ॥ హీనుడొకడు న- న్నిట్లో చెరబట్టి - యేగుచుండె జూడవేర ॥ప్రా॥
1 నిదురించుచున్నట్టి - నిండు చూలాలనన్ను - నీచుండు కొంపోవనేల।
కదసి యీదుష్టుని - ఖండించి త్వరగాన - గాచిచేకొనుము
యీవేళ ॥ప్రా॥
2 అయ్యయ్యోనా మొర । యాలించుటకు నొక్క - డైన వేలుపుగా
నరాడా । చయ్యన నను బట్టి - సాగుచున్నాడు గని - జంపుమా
జగజెట్టి కాడా ॥ప్రా॥
సీ॥ ఓరిపాపాత్ముడా యోదొంగవాడ నీ
కేమిలాభమురనన్నేడిపింప
నం జర గొనిపోకు నానగలన్నియు
నీకు నేనిచ్చెద నిజము వినుము
నిండుచూలాలను నేబతివ్రతనునా
కాంతుడ కాంచనకశిపుడుజుమ

మరికొన్ని దినములు మనదలంచెద వేని
వేగమేనన్ని ప్డువిడిచిపొమ్ము
అకట విధికిగరుణారవంత యినలేద
పెంపుతోడుత నామొరాలింపరాద
కావరేకొండలార వృక్షంబులార
సూర్యుడా యాకసమ భూమి చుక్కలార॥

క॥ అప్పుడు నారదముని య
చ్చోప్పున కడ్డంబువచ్చి సురనాధునితో
నొప్పారునీతివాక్కుల
జప్పున ననె నప్పొలంతి సంతసమొందన్॥

3 సరసాంగి— చతురశ్రగతి.

ప॥ ఓసురనాధా నీకిటుతగునా విను॥మో॥
అ॥ ఈసుదతీమణి సాధ్వీసునూ। వినుమో॥
మి। ఆసతోడ బురిజొచ్చిమాయివై — యీాసరోజముఖినిందుగర్భితో
నిగాసి బెట్టి యిట్లీపుగైకొనగ । మోసమవును వినువుము కూడ
దిటుల॥నో॥

౧ హాతెలిసెన్నీ కోరికెతెరగద్దిమో॥ యూహా॥
ఈతరుణీసుతు జంపుటకై । నీతిశాలి హరిభక్తుడున్నడు - స్నినర్హ
లాత్ముడును దీర్ఘజీవియును । యీాతలోదరికి బుట్టునభర్తకుడు -
నీవునెల్ల జగములు సంతసిలగ॥ నో॥

ఉ॥ పంతముతోడ నీపయిని బాముపలెన్నగ బట్టుసమ్ము దు
ర్దాంతుడు లోకకంటకుడు దానవభర్తనిజంబుగా మహా
శాంతుడు విష్ణుభక్తుడును సన్నుత శీలుడు బుట్టుదీని కి
యింతి కతంబు నీ హితముకై యని నారదుడిట్లు సెప్పినన్॥

గీ॥ అప్డు దేవేంద్రుడు నమ్మించిదనుచు గనక
కశిపుభార్యను విడనాడి కడుముదమున,

నాకపురి కేగెనంతట నారదుండు
జనియె దనయాశ్రమమున కా సాధ్వితోడ॥

క॥ సృష్టిస్థితిలయ కారణ
యిష్టాలోకప్రద మహేశ్వర సకలా
రిష్టాపహారణకరుణా
వష్టబ్ధాదార్స్య యరసవల్లీనూఙ్యా॥

మాలిని॥ సకలమిథున సుసంతాన ప్రదాన ప్రకాశా
ముకసముదిత మార్గా వ్యాప్తసత్పద్మకోశా
సతతభువనబంధూ సర్వలోక ప్రణాశా
క్రతుహవిరనుభోక్తా కర్మసాక్షీదినేశా॥

గీ॥ అవధరింపుము వేయిదివ్యాబ్దములను
ఘోర తపమాచరించి తాగోరుకొన్న
వరముల బ్రహ్మచే బొందిమరలి వచ్చి
హేమకశిపుండు మంత్రులకిట్టులనియె॥

౨ నాటకప్రియ—రూపకము.

ప॥ మీకింక నేమమూ! నాకోర్కె దీరివచ్చితి॥ మీ॥

అ॥ నాకుమించినలోకములను! నాథుడెవ్వాడింక లేడు! వైకుంఠునిజంపెదనింక! నిక్కంబిక॥ మీ॥

చ॥ నాకములో భువిలోన - లోకములోనైననన్మరి! నాకుబ్రహ్మసృష్టిచేత నాశమేలేదహహా॥ యం॥

౧ నరులచేతనైన గి - న్నరులచేతనైన వానరులచేత సురలచేత - నాగ సభక్షురులచే! నిరతము స్థలచరజలచర - నిఖిలజీవకోటిచేత! మరి శస్త్రాస్త్రములజావ - మావున్నవటు న్నిజము॥ న॥

గీ॥ అజుడు నేకోరిన వరంబులన్ని యిచ్చె
నెల్లజగములు నాకికనెదురులేదు
మిగుల గృతకృత్యుడనటంచు మిన్నుముట్టు
స్వర్ణకశిపునకు మంత్రిసంఘమనియె॥

౫ గౌరీమనోహరి - చతురస్రగతి.

ప॥ అకటా యేమిచెప్పుదుమయ్యా । యధిపామాకునోరాడ॥ ద॥
అ॥ అకలంకగుణా - యయ్యోనీగృహిణి । యగుపడదదే - మయ్యోనో తెలియ॥ మ॥
చ॥ ఇకనేమిచెప్పగలె గెదమః పోతు - టిగకైన జారశక్యముకాని । ప్రక టదనుజ పాలితాంతఃపురము - పరికింపనే మొ శూన్యమయ్యె॥ న॥

గీ॥ పదిదినములయ్యెగాన మప్పురమసాధ్వి
యేమియయ్యెనో రక్షకులెల్లదెసల
వెదకుచున్నారు కలవార్త వినికిలేదు
అకట యికనేటిసేమమో యసురవర్య॥

గీ॥ ఇట్లుమంత్రులు జెప్పగ నేపుదరిగి
రోత్తవడి హేమకశిపుడు తత్తరిల్లి
వేడినిట్టూర్పు నిగుడించి వెలదికొరకు
సెడదనీరయి యిట్టునుడరజొచ్చె॥

౬ రామప్రియ - చతురస్రగతి.

ప॥ ఏమైతివో ప్రాణేశ్వరినీ॥ నే॥
అ॥ నామనోహారిణి । నన్నొంటిగచేసి॥ యే॥
చ॥ నేమునిగననానిను దీయని- నీవడివిననా । కామినీమణీ పూర్ణగర్భి ణివి - గదే పాడువిధియెంతజేసె॥ నే॥
౧ ఈవులేనివార్త - కెటెప్పైచునీభర్త । యేవిధానబోతి - వెటుల మాయమైతి । దేవిపక్షివే నీవాతెర - తేనెజిల్కవే । రావదేమిత్వర గనీకొరకునీ - ప్రాణనాథుడిటు లెదురుచూడ॥ నే॥
వ॥ అకటా యోభువనైకసుందరి యోహో ప్రాణేశ్వరీనిన్నుగా నక నే నొక్కక్షణంబునిల్వగలనా నన్నాసి నీవోర్వకిం తకు వైరాగ్యముపూని బ్రహ్మమున లీనంబైతివో లేక వం చకుడై మాయమున చేతనో హరినినున్నాద్ధ్వేమరేమైతివో॥

గీ॥ స్వర్ణకశిపుడిట్లు జాలినిగుందగ
గగనగమన మొప్పగా ముదమున
దనుజనాధు దేవిగొనినారదుడువచ్చి
మెరుపుతోడివెల్ల మేఘమువలె॥

గీ॥ పుట్టు తనయుని జంపనీపోలతి ఛమర
భర్తగొనిపోవ నేనడ్డుపడివదిల్చి
యింతకాలము నీసాధ్వి నేనుగాతు
నేనగ దనుజుడు మునితోడ ననియెనిట్లు॥

చారుకేసి - త్రిపుట.

ప॥ తెలిసెలే యూమోసకారి - దేవేంద్రుడు చేసిన పనియిదా॥ తె॥

అ॥ నాతగను కొమరునిన్ జంపగ- నెట్టుకొనియె నదెంతద్రోహియో। తె॥

చ॥ పులిమీసములు పెరుకునట్లు - శరభమగ్గిలో బడునట్టు। బలుతాచు
న్మెద్దికునట్లు - నలిపెగీకు నాకాయుధములుండు॥ తె॥

౧ నేటితో స్వర్గము పనిసరి॥ నిఖిలదేవతల పనిసరి। మీటిదిక్కుల
నేలగల్పెద - మేరువకు దలక్రిందుసల్పెద। సాటియెవరు నాకీజగము ల
నేటికికజాలము సేసెద। చాటించుచు నాజయభేరి - మేటిబ్రహ్మాండ
మెల్ల పగులగా॥ తె॥

మ॥ భళిరాయెంతటి గుండెదీసిన పని న్పాకారి పాపాత్ముడై
నలిపెన్పారద యూతబంధుడవు నాచర్మంబు నీపాదర
క్షలుగావించిన నైన నీఋణము నాశక్యంబె తీర్పంగనం
చొలయన్మ్రొక్కిన సంతసిల్లి చనియె న్వృద్ధాశయుండంతట॥

మ॥ గులికన్పోయిన ప్రాణముల్మరల గైగొన్నట్టు మాసీంద్రుచే
గలికి బొందివిమోద వారినిధి మగ్నంబైన డెందంబుతో
జెలియన్వాయిగ గోటలోనిడి సునాసీరాది దిక్పాలురం
జలితో గప్పముగట్ట జేసియరి రక్షస్వామి యేతేరగ॥

ద్వి॥ అంతగొన్నాళ్ల కాయసురేశుకాంత
సంతతసకల సజ్జనసుతస్వాంత

౨ గరితవేయేఁడులు గర్భమ్ముమోసి
చిరుతని గనెనెల్ల చింతలుబాసి
౩ స్వర్ణకశిపుఁడును జాలమిన్నందె
ఘూర్ణమోదము జగములకును బొందె
౪ అరిగి శుక్రాచార్యు డబ్బాలుగాంచి
పరగనాతని పేరు ప్రహ్లాదుడనియె
౫ బిడ్డడు నానాట బెరుగుచునుండె
జడ్డివేల్పుల నోము సంపదపండె॥

౮ కీరవాణి—త్రిపుట.

ప॥ గణింపగబ్రహ్లాదుని । ఫణీంద్రునికైన శక్యమా।
అ॥ గుణాకరుడాబాలుని ను - గుణంబులనేకములుగలవు॥ గ॥
చ॥ వినయంబున బెద్దలగాంచు । గనికరమున దీనుల బెంచు । నన
యంబు నిగవర్ణమించు - నన్యకాంత దల్లిగనెంచు॥ గ॥
౧ కలనైన నవ్వులకునైన । గల్లసబ్బుకాట కొల్లడు।
కులవయో సౌందర్య బలవి । ద్యలనుగల్గియు ద్రుళ్ళడు । పలుమరు
సాధులతోఁగూడు - వ్యసనంబులకు న్దానోడు । వెలయంగా విష్ణుని
బాడు - వెర్రియె త్తినటులనాడు॥ గ॥
సీ॥ ఇతరులమనసునొప్పించడే కరు
ణావిశిష్టుడు తనకెంత చెల్లియైన
జోద్యమునకు నయ్యుజూడడే ధృతిశాలి
పరకాంత దానెంత సరసుడైన
నఖిలజనంబుల కడకువ జూపు నే
విజ్ఞానితాదార బిడ్డడైన
దెలియని యట్టుల దిరుగు నేతత్త్వవి
స్ఫూర్తితా సర్వజ్ఞమూర్తియైన
వ్యసనముల కెదురు చుక్క సత్యంపు మొక్క
యందపు తుదిమెట్టు తెలివికాట పట్టు

జ్ఞానభాగవతాగ్రణి దానవమణి
యజనకున్న కీర్తిసున్న ప్రహ్లాదునెన్న॥

౯ వకుళాభరణము-రూపకము.

ప॥ హరిభక్తుల బ్రహ్లాదుని - సరివారెందైనగలరా॥ హ॥

అ॥ పరికింపగ భూతభావి - వర్తమాన కాలంబుల॥ హ॥

చ॥ సరిగా గుడుచుచున్నైన - మరియే యవస్థనైన। స్మరించి మాధవు పాదము - మరచు జగం బంతయు॥ హ॥

౧ హరిచింతా పరవశుడై - యతడేడ్చు నొకచోట। హరిభావనారూఢ చిత్తుడై పాడు నొకచోట। హరికిదక్క వేరులే - దని నగు నొకచోట। హరి యను నిధానము గంటి - ననియుబ్బు నొకచోట। హరిహరి యనునొకచోట - నానందాశ్రువు లొల్క। నురుపులకాంగ కన్నుమూసి। యూరకుండు నొక్కచో॥ హ॥

గీ॥ ఇట్టు విష్ణుభక్తి మట్టుమీరగ లోక
మెరుగ లోక వైరి యెత్తినట్టు
తిరుగు సుతుని మనసు దిద్దుటకై యెంచి
కనకకశిపు డతనిగాంచి యనియె॥

౧౦ ధేనుక-త్రిపుట.

ప॥ చదివించెద గురువు నొద్ద। చదువుకోర నాతండ్రి॥ చ॥

అ॥ చదువనివాడు మూఢుడై చెడు। జదువ సదసద్వివేక మొదవు॥ చ॥

చ॥ పదపడి నేగెల్చిన జగముల - వైభవ మొకింతయు జూడవు। వదలని మాంద్యముతో నంధుని - వలెలోకమెదో యెరుగవురా॥ చ॥

౧ సాటిబాలుర తోడగూడి - యాటాడ వే కోర్కెగోరవు। మేటిశాస్త్రములు గల్గిన - చోటముచ్చటకై నుండవు। నీటుగ నలంకరింపగ నొల్లవు - నెరతనమున హాస్యములాడవు। మాటాడవు కల కల నవ్వి - మరివెర్రి వానివలె నుందువురా॥ చ॥

సీ॥ గాజుపోలిక .రెట్టిగావించెడినైజ
మగు తెల్వి దీపంబునంటివిద్య
చెడుగుణంబుల నెల్ల శీఘ్రమె ఖండించి
మంచి గుణములు గావించువిద్య
కష్టకాలంబున గడునొంటి పాటున
నుల్లము నోదార్చుచుండు విద్య
విద్య శాశ్వత సత్కీర్తి వెలయజేయు
నిహపరంబుల విద్య తరింపజేయు
విశ్వమంతయు నడిపించు విద్యగాన
విద్య నేర్పుము వేగ నావెర్రితండ్రి॥

మంజరి - ధన్యాసి.

౧ అనిచెండామర్కులను గురువులకు - నప్పగించెనబ్బాలుక
గనకకశిపుండు సుముహూర్తంబున - గంజాక్షు భక్తిలోలున్
౨ ప్రహ్లాదుని గురువులు చదివించిరి - గ్రంథంబుల గొన్నిటిని
నాహ్లాదమ్మున సూక్ష్మబుద్ధి యుత - డప్పగించెనన్నిటిని
౩ అంతట గొన్నిదినంబులు గడువగ - నసురభర్త మదిలోన
భ్రాంతుండేమి పఠించెనో చూడగ - వలయునను మదలపూన
౪ గురువునొద్ద నున్న సుతుబిలిపించి - కోరిక యువ్విళులూర
నరుసుగ దొడలందిడుకొని ముద్దిడి - యనియె న్వేడుక మీర॥

౧౧ కోకిలప్రియ - చతురశ్రగతి.

ప॥ ననుగన్నతండ్రి పలుకర - తనయా నాతోడ ॥న॥
అ॥ తనయాలాపముగదా - జనకశ్రుతి భూషణము ॥న॥
చ॥ అనుదినమును సంతోషణము । జనిత శ్రమ సంశోషణము
వినుతొల్లి సలుపు జపఫలమా - ఘనదానవ కుల జలధిశశీ॥ న॥
గీ॥ అనుచు .జెక్కిలి ముద్దిడుకొనుచు గారా
లించుచుర్జుంచుదువ్వుచు నెద్దినీకు

భద్రమై యున్నదిప్పుడు పల్కుమనగ
జనకునకు సర్వవేత్తయా తనయుడనియె॥

౧౨ షణ్ముఖప్రియ - ఆది

ప॥ వినుదనుజకుల మణీవిశదముగ వినిపించెద నాకుదోచినమంచి ॥వి॥
అ॥ గనుమెల్ల దేహధారులకుని - ల్లనుచీకటిపాడు నూతిలోప
లను గూలక మీరు మేమను మతి - భ్రమణంబున భేదబుద్ధిలేక॥
చ॥ అనయంబును సర్వము విష్ణుమయం - బనియాతనియందుల్లము జేర్చి
పనమందుంతుల మేలని తలచెద - ననుమానముడిగి యాతా
రామతి॥ వి॥
గీ॥ అనుచు దనకున్విరోధియా హరినమస్త
భూతమయుడంచు దద్భక్తిపొందియుంట
యెల్లభంగుల మేలను పిల్లవాని
కిట్టులనె హేమకశిపుడొకింత నవ్వి॥

౧౩ హేమవతి - రూపకము.

ప॥ ఇట్టిబుద్ధినీకెట్టు - బుట్టెరా నావైరిపట్టి॥
అ॥ చెట్టగా మరెవ్వరైన - జెప్పిరా - నీకెతోచెన ॥యిట్టి॥
చ॥ కట్టాయాభాగవతులే - కాంతంబున బల్కిరా । బట్టబయలు
పగవాడ - వైకుంఠుని బొగడెదేల॥ సి॥
౧ సురకిన్నరనాగఖే - చరులను సృజించుటయో । గరుడయక్షవిద్యా
ధర - గంధర్వులగూల్చుటయో । మరిసిద్ధులగెల్చుటయో -
మానుల బాధించుటయో । హరిగిరియంచు నడుమో - హాం
ధుడవై చెడనేలర ॥యి॥
సీ॥ అనుతండ్రి మాటలు విని పురోహితునకు
నిట్లను బ్రహ్లాదుడింపుమీఱ
మోహనిమూర్ఖలనంబున జేసియెవ్వని
యెడల దత్పరులైన యెరుకగలుగు
పురుషులకున్దాము బరులను భేదంబు
తెలియబడదొయట్టి దేవుగొల్తు

నజ్ఞుల హితమకన్యులకు స్వేద
మరసి సర్వాత్మకుడైనయీశు
జ్ఞానలభ్యుని గన్గొన జాలరైరి
యినుము సూదంటిరాతి చెంతనెటుదిరుగు
నాహృషీకేశునంటుట కట్లదైవ
యోగమున జేసి నాచిత్తమొగి భ్రమించు॥

ధర్మవతి - రూపకము

ప॥ హరిని విడిచి నాదు చిత్త - మన్యుల జేరు టెటుల శ్రీ॥ హ॥
అ॥ అరవిందము మానిమదన - మందుదేటి వాలునా శ్రీ ॥హ॥
చ॥ సరిగా మందాకినిలో - స్నానమాడు రాజహంస
బురద నక్కగుంటలోన - మున్గుట కాసించునే॥ శ్రీ హ॥
౧॥ మంచియావి మానికోయిల - మరికొంచెం జేరునా
ఘనంపు వెన్నెల గ్రోలు చకోరము । మంచుగడ్డకొరుకున శ్రీహ॥

మంజరి - ఆరభి

౧ అను ప్రహ్లాదుని ధిక్కరించి యిట్లనె గనకకశిపుతోడ
నొనరబురోహితుడో యసురనాథ - యూరక నరిబడు వాడ
౨ కొడుకుగాడు నీకువీడు రాక్షస - కులమునకుచ్ఛత్రుండు
కడు దానవాంతకుండైన హరి - గాదనక పొగడుచుండు
౩ నీతనయు నేము మంచిశిక్షల - నీతిపరుని జేసెదము
మాతోడబంపు మితని కీబుద్ధి । మరి తొలగద్రోసెదము
౪ అని బాలుని దనవెంట బెట్టుకొని । యప్పురోహితుడు సెప్పె
ఘనపాఠంబుల నాతనికి గొంత । కాలము నీతులు మప్పె॥

గీ॥ ఇటుల నీతులబోధించి యెట్టకేల
కతనికింగల బుద్ధి ద్రిప్పితి నటంచు
నెంతయున్నమ్మి యప్పురోహితుడు సంత
సంబున నాత్రిజు సేశ్వరుని సన్నిధికిని.

౧౫ రిషభప్రియ - త్రిపుట.

ప॥ మందరికిద్రోసె దండ్రికి మ్రొక్కుమని ప్రహ్లాదుని॥ ము॥
అ॥ అందముగ దనతల్లి చేత నలంకృతుడై యున్నవాని॥ ము॥
చి॥ డెందంబున నధ్గునకు హా। రి దలంచి మైమరచువాని। పొందు
గాను విష్ణుభ క్తియే। పురుషాకృతిగ నున్నవాని॥ ము॥
౨ జనని గర్భముజొచ్చిన మొదలు। శౌరిధ్యానము గల్గువాని। సనసి
త్రపలో విష్ణుమయముగ నెల్లజగముం జూచువాని। వినయకారుణ్య
వివేకలక్షణాదిగుణముల కాటపట్టు। యినవాని బుధలోకమాన్యుని
నేపున దనశిష్యుడగువాని॥ ము॥
గీ॥ ఇట్లు ప్రహ్లాదు నప్పురోహితుడు హేమ
కశిపునకు మ్రొక్కజేసి యింకను బరీక్ష
జేసికొమ్మన దండ్రి యచ్చెరుతవాని
దొడలయందుంచి ముద్దిడి నుడివె నిట్లు.

౧౬ లతాంగి - ఖండగతి.

ప॥ నాకద్భుతంబయ్యె। నాతండ్రి చూడగను॥ నా॥
అ॥ నీకింత కాలంబు। నేర్పెనది నీగురువు॥ నా॥
చి॥ ప్రాకటముగ నేర్చిన। పద్యంబొకటి చదివి। సాకల్యముగా వి।
స్పష్టార్థము నుడువుము॥ నా॥
౧ నిన్ను మెచ్చరు చదువ నీతోడిబాలకులు। అన్నిటి సమర్థులుగ।
దానీశుల। నెన్నకు నీతిగాని యీవుందువాయంచున్। గన్నారగ
గ్గనుగొన। నున్నాడ న్నాన్నా॥ నా॥
క॥ అని మచ్చికతో గురులన్
గొనగోళ్ళన్ దువ్వి ముద్దుగొను చింతయు వే
డ్క నడిగినన్ ప్రహ్లాదుడు
వినుపించెను దండ్రికిట్లు వినయముతోడన్.

వాచస్పతి - త్రిపుట.

ప॥ చిల్లచదువులలోని మర్మము। నేజెప్పెదను వినుము తండ్రి॥ ఎ॥
అ॥ కల్లగాండకులశాస్త్రమ్ములు। గలవు పెక్కులవన్ని యేల॥ ఎ॥

మి॥ ఎల్లవుకున్నఖ్యము మొదలుగ। నిలదొమ్మిది భక్తివిధమ్ముల।
నల్లహరిన్ గొలువ భద్రం। బనెద మనోవాక్కాయంబుల॥ నె॥

౧ చెలగు వెన్నెల గ్రుడ్డివానికి - చెవిటివానికి శంఖారావము। వెల
యు చదువులు మూగివానికి। వెలదుల నతినపుంసకునకు। చెలిమి
కృతఘ్నునియెడ హవ్యంబులు భస్మరాసియందున।వలె వ్యర్థంబయ్యె
డు శ్రీహరి। భక్తిలేనివారల బ్రతుకుల॥ వె॥

చ॥ హరికి సమస్తకర్మములు నర్పణసేయకయున్నవాడు శ్రీ
హరి కథబల్కువాని దనయయ్యగ నెంచనివాడు ఘోరదు
ర్భర భవవార్ధి దాటు టెట్లు వానికి మోక్షము గల్గుటెట్లు పె
క్కరయగ నేల శాస్త్రము లహో హరిభక్తియె తండ్రి మేలగున్.

గీ॥ ఇట్లు శ్రీహరిభక్తి నుతించి తనదు
బుద్ధత పల్కెడు పలుకులు ములుకు లట్లు.
చిత్తమున నాట హేమకశిపుడు మండి
పడి పురోహితు జూచి యుబ్బంగి ననియె.

౧౫ నటభైరవి - ఖండగతి.

ప॥ ఔర మోసముజేసి - తాహా పురోహితుడా॥ యౌర॥
అ॥ వైరిభక్తిన్నొప్పి। బాలకుని జెరచితివా॥ యౌర॥
మి॥ సారముగా నీతులు। జదివించక వీనికి భోరున హరికథలన్।
బోధించితె ఛీఛీ॥ యౌర॥

౧ అరయ స్వామిద్రోహ। మాచరించితి వీవు। ధరణి సురమాత్రుం
డవు। తథ్యముగ విప్రుడవె। పరగ నధర్మంబున। వర్తించెసి మంత్రికి
దురితంబగు రోగము। మురికి వానికింబలె॥ ఔర॥

క॥ ఇటు విలయ కాల రుద్రుని।
యటులన్ క్రోధోగ్ర మూర్తియై దనుజుండా
భటటి బల్క బురోహితుడు
గటకట బడియిట్టులనియె గడువినయముగన్॥

౧౬ ఖరహరప్రియ—రూపకము.

ఫ॥ తప్పులేదు మావలన దైత్య చంద్రమా వినుమ॥ త॥

అ॥ చప్పున మాపై నేరము । స్థాపించకు కోపించకు ॥ శ్రీ॥
చ॥ ఎప్పుడు నీసొమ్మేతిని । యిట్టిబుద్ధి చెప్పిరమా । యిప్పాపసికిదినైజం । బింతయు నిజమోయప్పా ॥త॥
౧ అరయనీపురోహితుల । మదియుగాకభాగవతులము । ధరణినప్పొక్కప్రతులము । తలప నీకుశత్రులమా । కరప మితనికిట్టిబుద్ధి । మరి యెవరున్మప్పలేదు । హరిభక్తి స్వభావమతని । కద్దుము నీనేచుణ-కొలది ॥త॥

సీ॥ ఇటుల బల్కెడు నప్పురోహితుని యెడల
దప్పులేకుంట పరికించి తగదలంచి
సంశయాద్భుత కోపముల్సందడింప
దలను బరికించి యిట్లనె దనయుతోడ ॥

ఆభోగి—రూపకము.

ప॥ నీకు గురువు చెప్పనట్టి - నీతియెట్లువచ్చెరా॥ నీ॥
అ॥ వాకొను మరి యెవరు చెప్పిరో । వారి పేరు పుత్రకా॥ నీ॥
చ॥ ప్రాకటముగ వీరదనుజ । వంశజుండ వయ్యునీవు । వైకుంఠుని బొగడనేల । బనికి రానివాడ వగుచు॥ నీ॥

క॥ అని ధిక్కరించు తండ్రిన్
గని ప్రహ్లాదుండు పిన్న నవ్వొలయఁగన్
ఘనవిష్ణుభక్తి ధైర్యము
బెనగొన నపుడిట్లు పల్కె వినయముతోడన్ ॥

మోహన—రూపకము.

ప॥ దొరుకునె హరిభక్తి । బొంది । తోడనే పుట్టకున్న । సురవైరి విను ముతండ్రి । చొప్పెరిగించెదను నీకు ॥దొ॥
అ॥ అరయ గృహవ్రతులై విష - యాసక్తినంధులై । సరిచర్విత చర్వణముగ । జచ్చుచు బుట్టెదరు వారికి ॥దొ॥
చ॥ శ్రుతులు౯ జెప్పిన నైనం । బదపడితమయిచ్చనైన । మరియేమిచ్చిననైన౯ । నరణ్యమున కేగినైన ॥దొ॥

౧ భళిర గ్రుడ్డివానినూత । బట్టుకొన్న గ్రుడ్డివాడు । తలవ నభీష్ట స్థానంబు । చాచేరగ లేని యట్లు । బలుకర్మ నిబద్ధులైన వార లెరుకతోడ విష్ణు । గలియరుకించనులోని - ప్కామ్యాగులైన భక్తు లవలె ॥దా॥

౨ తనర శోధింపగాబడి । యెను సమస్త శాస్త్రములను । వినువెయ్యే టికిగాధలు । విష్ణుభక్తి నావలేక । పనివడి దుర్మేధస్గోని । పార ము ముట్టగవచ్చునె । ఘనక్రోధలోభ మోహా । కారణ సంసా రాంబుధి ॥దా॥

గీ॥ అనుచు బ్రహ్లాదు డతి ధైర్యమునను విష్ణు
భక్తి తత్పరుడై యిట్లు బల్క నోర్వ
జాలక హిరణ్యకశిపుడబ్బాలు దొడల
నుండి దిగద్రోసి మంత్రులనుగనియిట్లనె ॥

సూర్యకాంతము — త్రిపుట.

ప॥ వింటిరా యాపితృద్రోహి । పేరడంబులు మీరెల్ల ॥ వి॥

అ॥ జంతు భంగి బినతండ్రిన్ జంపిన । పంచి నెట్లునుతించుచుండె నా॥ వి॥

చ॥ కంటిరె నాశత్రుపుత్రునకుర్ । గడువైరియని యెంచక యాతుం టరి హరి భక్తి మరిగినా । తోబగగొని చావబూనె నకటా ॥వి॥

౧ కొంచెమైన భయంబులేక । క్రూరుడు తనతండ్రినైన నన్ । వం చించి యిటుల నాపగి । వాని స్వర్ణించుచుండె మంచి తనమున బోధించినన్ । మానక పంతము బట్టెను నా । కెంచగబుత్రరూపమున జన్మించెన్ దుర్భర వ్యాధి యహహా ॥వి॥

౨ అవయవంబుల నెముక గుళ్ళిన యవయవము దెగగోసి మిగిలిన యవయవము రక్షించు వైద్యుని యట్లునే వీని । నవినీతుగుల ద్రోహా నధము । హరిపక్షపాతి జంపించి । ప్రవిమలంబు గావించెద మద్వంశము । వీరవ్రత విఖ్యాతిన్ ॥వి॥

క॥ అని యిటుల హేమకశిపుం
డనూన హరిచింత నామృతా స్వాదున్ వ

జ్జనమోదుఁ బ్రహ్లాదున్
మనుమాడగ బనిచెనపుడు దుష్టాసురులఁ॥

శా॥ ఛాయోపాశ్రమలాధి నాథ శ్రితరక్షాలోల మందేహాద్రై
శ్రేయాకణ్వా దవానలావిబుధ ముక్తిస్థాన సర్వామగ
ధ్యేయాపంశతిగేయ వేదమయ భూతేశా సత్యసంచారప్రా
ప్తేయాద్రి ప్రకటోదయా యరసవల్లి సూర్యనారాయణా॥

పంచచామరము॥ సరోజమిత్ర లోకనేత్ర సాధుసౌఖ్యదాయకా
స్ఫురచ్చరిత్ర సత్యపాత్ర భూరిదేవనాయకా
చరాచరాది కారణాయ సాధ్యరోగ హరణా
అరిష్టగర్వ తస్కరా సదార్సవల్లి భాస్కరా॥

సీ॥ చిత్రగింపుము హేమకశిపుడు తనదు
బాలుఁడా రక్కసులచేత బలువిధముల
నైన జావక యుండుట కద్భుతంబు
జెంచితనలోన దానిట్లు చింతజేసె॥

చక్రవాకము-త్రిశగతి.

ప॥ కొంటెనైన జావడి - కుట్రదేమి హేతువా॥ కోం॥
అ॥ అంచిత తేజమ్మునదా । నంతకంతకు స్మిరెడు॥ కోం॥
చ॥ పంపి సముద్రంబున ముం । పించితిదావాగ్నింగా । ల్పించితి గ్రోలిం
చితి విష మేఘంగుల ప్రోక్కించితి॥ కోం॥
౧ అరిదితెలియ బోడుజీవ । నౌషధంబు తెవ్వియైన । దరుగడు తేజో
బలముల్ దైన్యమొకింతయు బొందడు । వెరువడు దిక్కుల బారడు।
మరికంటన్నది వెట్టడు । జోరడు శరణుతల్లికైన । నెరుగడు తన
దేహమైన కోం॥
౨ పలుమరు నేజేయుబాధ । పరులతోడ దెలుపుకొనడు । తలపగ నా
యాగ్రహంబు । తనకనుగ్రహముగ నెంచు । కలుగడు నెత్తురు
మేనఁ । గందడు నొప్పియు దోచదు। భళిభళి యిచ్చిరుతనిదివ్య
ప్రభావమేమొ తెలియు॥ కోం॥

గీ॥ పోల్చగావీడుదివ్య తపోబలుండు
గానజంపనసాధ్యుండు వీనితోడి
వైరమున జేసినాకు దప్పదు మృతియని
వెతఁబడు సురారికి బురోహితుడిటులనె॥

మంజరి- రేగు ప్తి.

౧ అకట యిట్లుజాలి దూలవలెనా । యసుర నాయకానీవు । సకలదిగీశ
వ్రాతంబునొక్క । క్షణమున జయించినావు॥
౨ వీడనగనెంత లోకంబులోన । వీడుముదిరినకొలది । వీడున్దనసహజ
వక్రబుద్ధిన్ । వీడుగురు సేవనంది॥
౩ శుక్రాచార్యులు వచ్చునందాక । చూడు వీనిచేమనక । శక్రద్వేషణ
బుద్ధి వీనికిన్ । నలుపు నాతండు గనుక॥
౪ చింతిల్లకుమని పురోహితుండున్ । శీఘ్రంబుగ బ్రహ్లాదున్ । అంత
రంగముఁన్ ద్రిప్పవెంటగొని । యరిగె హరికథామోదున్॥

గీ॥ అంతనొకనాడు నొజ్జలు చెంతలేని
వేళ నాటలకున్దన్ను బిల్చుతోడి
బాలకుల గుంపుగూడిన యవ్వారితోడ
నలరి ప్రహ్లాదు డిటులుపన్యాసమిచ్చె॥

నవరోజు - ఆది.

ప॥ వినుడీ మిాకొక మంచిచెప్పెదను - విశదముగ నేస్తులార॥ వి॥
అ॥ మనకుదగిన చదువు చెప్పకొజ్జలు మనల మోసపుచ్చుచుండెగాన॥ వి॥
మి॥ గనుచుంటిరె మనవంటి బాలకులు । దినదిన మెటుకొందరుచచ్చెదరో
గనుక నెరిగింతు సత్యమాదారి । ఘనశాస్త్రంబుల సారముదీసి॥ వి॥
౧ ధరమానుష జన్మంబు దుస్తరము । మరి పురుషుడౌట దుర్ఘటము।
అరయ వాని కాయువు నూరబ్దము । లందునిద్రచే సగముచెడున్
బరికింపగ దక్కినసగమందున । బాల్యము గడచినపిమ్మటను । గర
మును యౌవన కౌమారవార్ధక । క్రములను దశలుమిగులనరుడు।
విరక్తిదెలియ స్వీయపరకీయ । భిన్నభావాంధకారమున । సరిగా
స్వకీయకమనమునన్ గో। సనకాయ పుర్వ్యాఛందముల్ । [illegible]వెరుగక

చిక్కుబడక గృహమున । దృఢమోహపాశబద్ధుండై । వరకళత్ర పుత్ర
మిత్రబాంధవ । వశుడై తుదమూఢుడై చెడక । గురుసౌఖ్యంబులు
స్వప్నములట్టుల । గోరకవచ్చును గాన వృథా । సరిపుచ్చక ప్రయాస
మున నాయువు । జవ్వనమున నే మేల్కొనుచున్ । బరమభాగవత
సమాగంబులను । సరించి జీవించువరకు శ్రీ హరిస్మరణ సేయుచా నంద
మున । దరించవలె సంసారంబుక ॥

సీ॥ హరియందు నెవడనియందు లేనియకంటె
ముక్తికారణమున్న భూతములకు
ఆకాశమట్టుల సంకటవిండియు
దానద్దియుంగాక తనరుచుండు
కల్లను నిక్కంబు గావించు నాతండు
మున్నకు విలువను బన్నునట్లు
అతనికి వేరైనదదియె శూన్యము దాని
నే మాయయని మనమెరుగవలయు
పెక్కులేల యెల్ల వేదాంతసారంబు
తేటతెల్లము గను తెలియబలుక
నద్దినలవో యదియె యీశ్వరతత్వంబు
హద్దిలేవో యదియె యీజగంబు॥

క॥ కలిమిగలవాని లేమిని
గలవాడెటు లాశ్రయించి కలిమిదెలుపునో
తెలియుము లేని జగంబది
మొలయు నశ్వేశు నొద్ద నున్నటులుండుక ॥

ఆఠాణా - త్రిశ్రగతి.

ప॥ హరిపరమున లేని జగంబదియున్నటులుతోచు శ్రీ ॥హ॥
అ॥ పరమభాగవతులు కాక । భ్రష్టులైన వారికెల్ల ॥హ॥
చ॥ ఆరయంగ సర్వభూతద । యయు నిష్కాపట్యంబును । బరమేశ్వర
భక్తిలేక - భ్రమోపహతులగు వారికి ॥హ॥
౨ సరి స్వప్నజాగరములు సమములనుచు దెలియలేక ॥ అరయ
నిత్యానిత్యకారు । జ్ఞాన విజ్ఞానోల్బణాక । ధరనాశా భంగములగు ।

తరుణీ తను భోగములను । మరిగి చచ్చి పుట్టిమరల । పరాయంబడు నజ్ఞానులకు ॥హ॥

గీ॥ స్వప్నజాగ్రత్సుషుప్తుల సాక్షియైన
వాడె పరమాత్ముడనంగ శ్రీహరియనంగ
వానిమహిమనుదోచు నీ లేనిజగము
గానవానిని ధ్యానింపగల్గు ముక్తి॥

మలయమారుతము - త్రిశ్రగతి.

ప॥ నిక్కపుభక్తికిలోబడు నీలవర్ణుడెన్న ॥
అ॥ తక్కిన వ్రతక్రతు నిష్ఠలజిక్క బోవడన్న ॥ని॥
చ॥ ఎక్కడివారలకైన మా రేహాపులవారికైన । నెక్కువవారలకైనన్ దక్కువవారలకైనగా ॥ని॥
౧ హరిమయము సమస్తజగం । బని సమదృష్టిగ గొల్చి । అరయనఖిల భూతకోటి । యందనయము దయసల్పి । సరిగాసత్యంబాడి । సాధులతో జట్టుకూడి । నిరతంబానందాశ్రుల । నరుందుపులకించి చేయు॥ని॥
మ॥ అనయంబుగ హరి కేశవా సకలకర్తా సర్వలోకేశ్వరా
వనజాక్షా పరమాత్మ భూతదయ గోపాలాకృష్ణ నారాయణా
ఘనసంసార పయోధిమ్మగ్నిన మముంగాపాడి విజ్ఞానమి
మ్మని నిష్కామత ప్రాణమున్నవరకు న్బ్రార్థించుడీ దేవునిన్॥

శ్రీరాగము - చతురశ్రగతి.

ప॥ హరిని భజింతమన్యంబుత్యజింతము । తరింతమీజన్మము । మిత్రులారా ॥హ॥
అ॥ నిరతము శాంతము । గురువుగ నెంతము । భరింతము దీనుల । నజ్ఞానుల ॥హ॥
చ॥ అరిషడ్వర్గంబులను జయింత । మనవరతము సత్యంబె వచింతము । గురుతుగ విశ్వాసంబె స్మరింతము । మరిసుర్రి సాధువుల సహవసరింతము ॥హ॥

౧ సలుపుదము దయను సర్వప్రాణులయెడ నిలుపుదము మైత్రినిమ్ము
పట్టుదకడ । చెలగి భాగవత సేవలుసేత మలపరకాంత మనమ్మగ
జూతము । కలుషము [illegible]భవము దిగద్రోతము । సలలితమగు
మోక్షఫలము గాంతము॥ హా॥

మంజరి - బిలహరి.

౧ అని ప్రహ్లాదుడు బోధింపగవిని। యసురార్భకులు చెలంగి। వినిసంతోష
పడి చేసిరి చేష్టల । వివరింపగ లనిపొంగి॥
౨ [illegible] హరి హరి హరి యని । చప్పట్లొకడు చరచు
ఒప్పుగ విష్ణుమయముంబిజగమని యొక్కడు బిగ్గరనరచు।
౩ హరికథ వినిపించు మొజ్జకథ । కరుగ గాపమను నొకడు
హరిభక్తి [illegible] । యగ్గించు నొకడు।
౪ [illegible] దైవంబను వేరొకడు
[illegible] దొర్లుచుండు వేరొకడు॥

[illegible] జేసి
నట్లు ప్రహ్లాదుడు దోషయభర్తకులను
విష్ణుభక్తుల గావించు విధము గురువు
[illegible] జరుగనిట్లు॥

[illegible] చతురశ్రగతి.

ప। [illegible] । నీకేటిక్కు నామ్రోల ॥వె॥
అ। [illegible] । సరిగా [illegible]లోకము లందైన॥వె॥
చ॥ [illegible] । నరగజోదు కరువలివడి తో
డనే । [illegible] ప్రాణుల । బొరిగొనందు నాసెలవు
[illegible]
౧ [illegible] విష్ణుండే [illegible] । చెప్పిదాని నోర్చొప్పిగా
[illegible]వంటి [illegible]నివాడు వేల్పులనేజంపనెటులో యె

కడున్నితోడి బాలకులకు మా । కమంగాన బుట్టించి విష్ణునిబా
గడి కులాచారముల్ జెగనునిన్ను । గడుదురాత్ము జంపబున్యాయగు॥ వె॥

గీ॥ ఇట్లు ప్రళయ రుద్రుడనగున దనకెద్ది
దిక్కు యెద్ది బలము తెలుపుమంచు
జంపబూను తండ్రి సన్నిధిగ బ్రహ్లాదు
డనియె నిటుల జిరునవ్వలరుచుండ॥

౨౩ భవప్రియ-చతురశ్రగతి.

ప॥ తెలియు మాతండ్రీ యెల్ల। దిక్కులకు దిక్కైనవాడె నా దిక్కు ॥తె॥
అ॥ బలులకు దుర్బలులకును నీకు । బలమెవ్వండో జగతికి వాడే బలము నాకు॥ తె॥
చ॥ చెలగునాడు కాలరూపంబునను । గలవిశేషములగుణాశ్రయుం డై । మెలగు నావిభుడు జగములు తానై । మించులీల సృష్ట్యాది క్రియల॥ తె॥
౧ సరిగాచి త్రంబు నే మూయసూ । మరిచి త్రంబు కంటెవైరి జగమందుగలడె పరువడి లోకములెల్ల జయించిన । ప్రభుడవని ప్రియంబులు నోర్చలేవు అరిషడ్వర్గంబుల దెగనోసి । హరిభక్తుడవై సుఖ గొనుము॥ తె॥

గీ॥ అనుచు హరిభక్తి మగ్నుడై యఖిలఘాతి
సమత బరిగెడు ప్రహ్లాదు శాంతవాదు
సాధుసమ్మోదు నిఃక్షేము జంపదలచి
హేమకశిపుడత్యుగ్రుడై యిట్లనియె॥

సువర్ణాంగి-చతురశ్రగతి.

ప॥ శౌరదుర్మతి చంపినజచ్చెద । నని తెంపుచేసెదేల శౌ॥
అ॥ ఈ కేడు జగములకు । నీకొండనేనైతి । లేరెందునాకన్న । శూరు లెవ్వ॥ శౌర॥
చ॥ వీరుండగు నాతమ్ముని జంపిన । కారణమైన జగమెంతయు వెదకితి । నీరూపున నెటనుండెడె వాడు నీ । నా గాయములతో నిన్ను గూల్తు॥ శౌ॥

క॥ అనిధిక్కరించు తండ్రికి
ఘనభూతసముదు మోక్షకాంతా ప్రియుడుఁ
వనజాక్ష భక్తచంద్రుం
డనిటు ప్రహ్లాదుడంచితా మోదమునన్॥

శ్రీ నామనారాయణి-రూపకము.

ప॥ వెదకనేల నా తండ్రి । విష్ణువు లేని స్థలమేది ॥వె॥
అ॥ పదపడి భూమినభః । పాతాళములందున॥ వె॥
చ॥ జలధిన్ గాలిన్ దిశలన్ । వెలుగున్ రేయిన్ బవళ్ళ । నలరున్నిల్లో
నాలో । సఖిజగన్మయుడాహరి॥ వె॥

మంజరి-చతురశ్రగతి.

౧ అను ప్రహ్లాదుని ధిక్కరించి యక్కనకకశిపుడాలోన
చెనటిహరియెందున లేడసనే । జెప్పగ వినవలెగాన।
౨ అగుపడగ గలవె చక్రింగిక్రిన్నారి నీ స్తంభమునందు
అగపడకమునటుజూపవేని । నీప్రాణంబులు నేగొందు।
౩ అనబాలుడు బ్రహ్మమొదలు తృణప । ర్యంతము నిండిన శౌరి
కనబడుట నీకుచోద్యమె యీపెను । కంబమందున సురారి।
౪ తప్పకయుండ నేడు చూడనగు బ్ర । త్యక్షత నాహరి మనకు
విప్పగనవసరచేతంగంబము । వ్రేయు హేమకశిపునకు॥

సారంగ - రూపకము.

ప॥ నరకేసరియైపొడమె । నారాయణుడా కంబమున॥ న॥
అ॥ చరాచరేశుండు ప్రళయ । చండమార్తాండు పగిది॥ న॥
చ॥ సురలు పూలుకురియన । చ్చరలు నాట్యమాడగిం
కరుణా ప్రహ్లాదుగావ । గనక కశిపుజంపిపోవ॥ న॥
సీ॥ గంభీర భీకర గర్జారవంబున
బ్రహ్మాండ భాండ కర్పరమువగుల
చటులసటాచ్ఛటాచలన సంజాత
ప్రచండవాతాహతిన్ గొండలెగయ

కాలానిలా భీః కీలాభ జిహ్వా ప్ర
భావళిక్ జగమెల్ల జేవురింప
తరుణేందు భాసుర దంష్ట్రానఖచ్ఛాయ
లలమిదిక్కులకు వెన్నెలలు గాయ
కరములు గముచు శిరముసింగంబు మూడిక్
నాభికిక్ క్రిందిభాగము నరునిపోల్కి
నలర నరసింహ రూపుననవతరించె
నా శ్రితపరాయణుండు నారాయణుండు॥

గీ. అటులు నరసింహమూర్తియై యవతరించి
తనసుతుని గరుణ దను రౌద్రమ్ముతోడ
గనుచునుండిన హరికినిట్లనియె దేవ
తారి యద్భుత వీరభయానకము గ॥

౨౯. మేచకల్యాణి - ఖండగతి

ప॥ హాయిదిగో నాగద । కైతివిప్పుడు విందు॥ హా॥
నాయనుజనింబంది । వై యడంచినదొంగ ॥హా॥
అ॥ మాయివై నానుతుని । మాటనిలపెట్టుటకు నాయెదుట బడితివా
నారాయణా॥ హా॥
చ॥ ఈయాకృతితోన । న్నే బెదరించెదవా । నీయుబ్బడగించెద
నేభారకనిల్వుము ॥ హా॥

మంజరి - శ్రీరాగము.

౧ అని కనక కశిపుడాగ్రహంబునన్ । ఘనగదతో బిట్టేయన్
గ్రహించుచు మనుజసింహంబు దెబ్బనవానిన్ డాయన్
౨ జేరిగరుసుండు సర్పముఃంబట్టు । చెలువున లోకువజేసి
యూరుస్ఫందసీ వానిగుండియల్ । జీర్చి వేవులందీసి
౩ తన కంఠహారముఃలుగ గావించి । తక్కువైతేయసేనల్
ఘనచక్ర విహారముఃన భరిమార్చి । గద్దియపై సభలో

౮ రౌద్రంబుగ గూర్చున్న నరహరిన్ । బ్రసన్ను సేయగలేక
రుద్రాద్యమరులు లక్ష్మీముఖశంకా - రుద్ధులైయుండవీక॥

సీ॥ అజుడు ప్రహ్లాదునకనెనట్లు లోదయయ్య
చూచితే యీయెల్లసురలకైన
నలరమాదేవికైనను భయంకరుడై
రౌద్రముగను నారాయణుండు
తేరిచూడగరాని తీక్ష్ణదృష్టింగొన్న
వాడుగావున నీప్రభుకిమెరయ
శాంతుని గావింప జనుమని బాలుకున్
న్సంతోషమున హరిచెంతజేరి
వందనము సేయు నరహరవాని నప్పుడు
చల్లగాజూచి శుభదయాహస్తమున నిమురి
తనువుపులకించి గద్గదకను జెలంగి
పరితుష్టించె సంతసానందాశ్రులెసగ॥

౨౮ గమకక్రియ - రూపకము.

ప॥ దేవసంశ్రితావనా । శ్రీప్రపతితపావన ॥దే॥
అ॥ కేవలసత్యానందన । యా విబుధజనగేయ ॥దే॥
చ॥ నీవేసగుణుండవుమరి నీవేనిర్గుణుండవుర
నీవన్నియుగావాదువు । నీతత్వంబెరుగదరము॥ దే॥
౧ నినుసుతింపలేక యింద్రాదివిబుధ దివిజులూరకుండు గనియుజక్కలంగడింప
కడగుపిల్లకాయతోని పనిగాని సేయబూనుకొంటి । బరకంతయు సిగ్గులేక
నను నేటు మన్నింతువో యయ । నాథనాథపరమాత్మ॥ దే॥

దండకము.

జయజయ సర్వజ్ఞ సర్వేశ సర్వాంతరాత్మా జగత్సృష్టిసంస్థాపనో
త్పాటనాద్యక్రియాలోల విశ్వప్రధానా సదాసాక్షిభూతా నిరాకారకూ
టస్థవిశ్వస్వరూపా తురీయా యవేద్యా ప్రభూ సచ్చిదానంద తేజో

మాయా [illegible] సత్యాత్మ [illegible] ప్రబుద్ధాత్మ తత్త్వ పరబ్రహ్మ నీయొక్క సంతు
ష్టికై వంశమున్ [illegible] నిర్వ్యళుం బౌరుషంబున్
బ్రతాపంబు నిష్ఠా [illegible] జపంబున్ దపంబున్
మహిమ [illegible] దంతి [illegible] భక్తి [illegible] చూకున్న
సత్యా [illegible] త్సరత్వానుసా
[illegible] బ్రాహ్మణ శ్రేష్ఠ [illegible] న్విరిష్ఠుండవై [illegible] న్నినున్
భక్తినెల్ల ప్పొగడున్ [illegible] భక్తి [illegible] నన్నను న్నతింతు
న్నినుం [illegible] ముక్తి
[illegible] రుండవు [illegible] నీసరోజాసనాదుల్
భయంబందుచున్నారు నీకోవ [illegible] నీసుందరాకారముల్
మంగళా [illegible] క్రూర సర్పంబు
[illegible] బాధించు [illegible] సార్థకంబయ్యె నీరాక
[illegible] మహా [illegible] కోపం బౌహో నిర్మ
లాత్మ [illegible] పంచత్సటా [illegible]
దంష్ట్రానఖ [illegible] ఘోరంబు కాలాగ్ని
కుండాభ నేత్రంబు [illegible] దుర్వారసం
సారదావాగ్ని [illegible] దేవ నానావిధా
[illegible] సందహ్యమానుండవై దేహ
[illegible] యీలోక సౌఖ్యంబు
నీవై భవంబు [illegible] చందంబు
నెన్నంగ [illegible] న్విరక్తిన్ గొనక లేక
[illegible] మా
నవుం డిప్పుడయ్యె యీ [illegible] నక్కరెవ్వారికి
వొందగా లేని నీ ప్రేమ [illegible] తాహా దయాసాగరా
నీదు వాత్సల్యమేమందునో భక్త [illegible] విలాసావతారంబులన్నివు
[illegible] గాని [illegible] గావింతువో
యన్న [illegible] చింతింపగా బోదు చిత్తంబు
[illegible] సారంబు [illegible] గాదో [illegible] బ్రం
దముం జూడగా [illegible] లేవెంతయో [illegible]

దుర్భాషలాలించు కర్ణంబులు న్నీకథాజాలమాలించ వి త్తరుగా నింద్రియా
పద్ధుక్తి తుచ్ఛసౌఖ్యంబులన్ బొర్లుచు న్నిన్ను సేవింపగా లేని మూఢాత్ము
లంజూచి శోకింతునే బ్రాజ్ఞులౌవారు నిన్నాత్మలో దారువందగ్ని చందంబు
గన్గందురో యాశ నీభక్తి నాకెప్పుడున్ గల్గజేయుంగదే కృష్ణ నారా
యణా వాసుదేవా ముకుందా నమస్తే నమస్తే నమస్తే నమః.

క॥ అని వినుతిసేయు ప్రహ్లా
దునిభక్తికి సంతసించి తోయజనయనుం
డనఘా యిచ్చెద నీకో
ర్కెను దెలుపుమన నిటుల త్తరి న్బాలుడనెన్.

కేదార - రూపకము.

ప॥ నను శోధించగ నేర । నారాయణ జగదీశ్వర॥
అ॥ నినుగోరికలెల్ల మాని నేగొల్చుట నీవెరిగియు॥ న॥
చ॥ ఘనసంసృతి బీజంబౌ । కామము బహుదుఃఖాకర । మును నీభక్తి
కడ్డనుచు మోక్షాసక్తి న్బొందిన॥ న॥
౧ ఎలమి నసించు నిహావిభవ । ములదెలియుక భృత్యజనము । గొలువ
వారి కీడుదురు । కోర్కెలు కార్యపరులు ప్రభువులు భళి నాకుం
గోర్కెలేదు । ప్రయోజనము నీకు లేదు । పొలపుగ గాను
మువృద్ధిం । బొందని వరముదయసేయుమా॥ న॥
ప॥ అనిమనవి సేయు ప్రహ్లా । దుని విజ్ఞానమునకు పరితోషంబై యు ।
ల్లసిల్లె న్నంశ్రిత హరి । చందనుడౌ నారాయణుండు దయచిప్పు
రెత్తన్॥

హిందూస్థాని భైరవి—చతురశ్రగతి.

ప॥ మేలు మేలు నిన్బోలిన । మేటివిజ్ఞాని కలడె । చాలసంతసించినాను ।
బాలుడ ప్రహ్లాద ।
అ॥ ఏమిమింక నాభక్తుల । కెల్లనిదర్శనమైతివి । హాళిమీరగా వల
సిన యన్నియేండ్లు నీరాజ్యము॥ మే॥

౧ మరియు సీనం[డ్రి నా దేహా । మరణానమునబుణ్యలోక।మరిగినాడు చింత దక్కి-హాయిగానుండు మీామీాద । కరము నిహాంబనుభవించి । కడపట నా చెంగట నీవరయగ నీ బాలరూపమంది । స్థిరంబుగ నుండువు॥ మే॥

ద్వి॥ అని వరంబులనిచ్చి హరియేగెనంత
వనజాసనుడు వచ్చి ప్రహ్లాదునకును
బట్టాభిషేకంబు బాగుగా జేసి
నెట్టన సురలతో నెలవులజేరె
ఘనభక్తి ప్రహ్లాదుకథ విన్నవార
లనఘులై శాశ్వతాహ్లాద మందెదరు
హరిభక్తి వృద్ధికియ్యది రచించితిని
ధరను నారాయణ దాసుడ న్నేను ॥

క॥ సకల జగద్బంధుండ ది
నకరా సత్య స్వరూప నళినప్రియుడా
ప్రకటారోగ్య కరుడ నే
వకజన మందార యరసవల్లీనూరా॥

తోటకము॥ కరుణాకర సంశ్రిత కష్టహరా
అరిభీకర సత్యవిహార వరా
సురవంద్య చరాచర సూత్రధరా
స్థిర మోక్షసుఖంకర తీక్ష్ణకరా॥

సురట—ఖండగితి

ప॥ మంగళము సూర్య జయమంగళ మవార్య॥
అ॥ మంగళము నీకుసురమాని తౌదార్య॥
మ॥ సంగీతవిలోల । సకలజగత్పాలా । సంగతబుతవత్మాక । శాశ్వత పరమాత్మా॥ మ॥

౧ భూరిలోకదీప(తిమూర్తిజ్ఞస్వరూప । ఘోరభవతాపమణిమండలకలాపా । సారారసవల్లి సంప్రాప్త నివాసా । నారాయణదాసానంద కరవిలాసా॥ మ॥

— * సంపూర్ణము * —

